విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 17, ఆగస్టు 2025

ప్రజా ఉద్యమ బాటసారీ
నీకు ఇక సెలవు

మూడు దశాబ్దాల అడవి బాటకు ఇక సెలవు

చావులోనూ కనుమూయని కామ్రేడ్ నీకు వందనం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామానికి చెందిన సుగులూరు చిన్నన్న, అలియాస్ నాగన్న, అలియాస్ విజయ్, అలియాస్ శంకర్ అనే మావోయిస్టు నేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు రెండు రోజుల కిందట ఎన్ కౌంటర్లో మృతిచెం దడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. చనిపోయిన చిన్నన్న మృతదేహాన్ని శుక్రవారం పోస్టుమార్టం అనంతరం తన కుటుం బానికి అప్పజెప్పారు. శనివారం ఉదయం విప్లవ వీరుడి మృతదేహం తమ స్వగ్రామమైన వడ్ల రామాపురం గ్రామానికి తీసుకొని వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి విప్లవ రచయిత సంఘం (విరసం) అధ్య క్షుడు నాగ పని, అంజమ్మ, పద్మమయూరి, పౌర హక్కుల నాయకులు అల్లా బకాష్ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా మావోయిస్టు నేతగా ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు ఎనలేని సేవ చేస్తూ సుదీర్ఘ కాలంగా ప్రజల సమస్యలపై అలుపెరగని బాటసారి లాగా అడవుల వెంట తిరుగుతూ పెళ్ళాం పిల్లలు తల్లిదండ్రులను వదిలేసి ఉద్యమ బాటే లక్ష్యంగా సాగుతూ కామ్రేడ్ సుగులూరు చిన్నన్న ప్రాణాలను అర్పించారన్నారు. చావులోనూ కన్నులు మూయకుండా విప్లవ వీరుడుగా కదం తొక్కి మరణించిన అమరవీరుడికి ఇవే మా వందనాలు అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలానే కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు కలిసి 2026వ సంవత్సరం నాటికల్లా దేశంలో ఎక్కడా కూడా మావోయిస్టులను లేకుండా చేస్తామన్నారు అది ఎప్పటికీ జరగదని ఒకరిని చంపితే వందల మంది విప్లవ వీరులు పుట్టుకొస్తారని అన్నారు. అంతేకాకుండా అడవిని అడవిలో ఉండే సంపదను వారు దోచుకునేందుకు మావోయిస్టులను చంపుతున్నామని పేరుతో అమాయకులైన గిరిజను లను కూడా చంపేస్తున్నారన్నారు. అనంతరం గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి తమ స్వగ్రామమైన కురుకుంద గ్రామంలో విప్లవ వీరుడు చిన్నన్నకు విప్లవ వందనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

కష్టానికి తగ్గ ఫలితం
ఉత్తమ అవార్డు ప్రధానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : శ్రమజీవులకు ఆయన ఓ వేగుచుక్క పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి చూపడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి వేతనాలు సకాలంలో శ్రమజీవుల ఖాతాలలో నగదు పడేల కృషి చేయడమే తన కర్తవ్యం గా భావించి విధి నిర్వహణలో అలుపెరుగని కష్టాన్ని చిరునవ్వుతో కొనసాగిస్తున్న ముళ్ళ ఆసిఫ్ భాషకు ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రులు ఆదేశాల మేరకు డ్రామా పీడీ సూర్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంశాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ముళ్ల ఆసిఫ్ భాషను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క సిబ్బంది పలువురు మేటీలు శనివారం ఘనంగా సన్మానం చేశారు.

వద్దన్నా వదలని 'వాన'

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కొన్ని గ్రామాలను వరుణ దేవుడు వదలడం లేదు. పది రోజులుగా ప్రతిరోజు కురుస్తున్న వర్షంతో రైతులు కలవరం చెందుతున్నారు. వస్తే అతివృష్టి లేదంటే అనావృష్టి అన్న చందంగా మండల పరిస్థితి మారింది. రెండు సంవత్సరాలుగా వంకలు వాగులు ఒట్టిపోయి చెరువులు ఎడారులను తలపిస్తున్న కనిపించని వరుణ దేవుడు నేడు నిన్ను వదల బొమ్మాలి లాగా కరుణ చూపిస్తున్నాడు. రెండు వారాల క్రితం వరకు త్రాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామాలు నేడు తనివి తీరా వర్షాలు పడడంతో ఆనందం వ్యక్తమవుతున్న మరోవైపు ప్రతిరోజు మోస్తారు వర్షాలు కురుస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని మదనంతపురం, చింతలాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, బందార్లపల్లి, తుమ్మలపెంట, అబ్దుల్లాపురం తదితర గ్రామాల పరిధిలో పది రోజులుగా ప్రతిరోజు ఏదో ఒక సమయంలో వర్షం పడుతున్నది. నాడు భూగర్భ జలాలు అదు గంటి పాతాళంలో కూడా కనిపించని నీటి చుక్కలు నేడు కురుస్తున్న వర్షాలకు ఊట బుగ్గలు కదిలేలా ఉన్నాయి. ఆయా గ్రామాల పరిధిలో బోరు బావులు కింద సాగుచేసిన టమేటా మొక్కజొన్న మినుము తదితర పంటలు వర్షాల దాటికి కుళ్లిపోయే అవకాశం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు చేసిన పంట పొలాలలో పాటు సాగుకు సిద్ధంగా ఉన్న పొలాలలో కలుపు మొక్కలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు వర్షం తెరిపిస్తే రైతులు మొక్కజొన్న, మిరప,పత్తి, టమేటా తదితర పంటలను సాగు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయా గ్రామాల పరిధిలో రోజువారి పనులకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతున్నది.

ప్రజల సంరక్షణే జనసేవాదళ్ లక్ష్యం : రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఆగస్టు 23 నుండి 25వ తేదీ వరకు జరుగు సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 16 -17 తేదీలలో జన సేవాదళ్ శిక్షణ శిబిరం శనివారం బేతంచెర్ల పట్టణంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్. యన్నా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ అరుణ పతాకావిష్కరణ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి వంద మంది జన సేవాదళ్ కార్యకర్తలు శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారనీ, భారతదేశానికి స్వాతంత్ర ఉద్యమంలో వేలాది మంది ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న స్వాతంత్రాన్ని నిన్న ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగిరేసిన ప్రధాన మంత్రినరేంద్ర మోడీ బ్రిటిష్ పాలకులకు మోకాళ్లొడ్డిన ఆర్ఎస్ఎస్ వాళ్లని పొగడటం దుర్మార్గమని దేశంలో అధికారంలోకి వచ్చిన 11 సంవత్సర కాలంలో రైతు. వ్యవసాయ. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం నిరుద్యోగులను పెంచడం అంబానీ, ఆదానిలకు ఊడిగం చేయటం లాంటి పనులు చేయడమే కానీ, మహిళలకు పేదలకు రక్షణ కల్పించడం ఏమాత్రం బాధ్యత లేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని విమర్శించారు. జనసేవా దళ్ కార్యకర్తలు పకృతి వైపల్యాలకు వరద ప్రాంతాలలో ఎదురొడ్డి ప్రజలకు అండగా ఉండి వారికి రక్షించే బాధ్యతలని ఇవాళ జరుగుతున్న అరాచకాలకు మతోన్మాదులకు బుద్ధి చెప్పేందుకు రేపు జరగనున్న రాష్ట్ర మహాసభలలో ఎర్ర సైన్యం జనసేవా దళ్ కవాతు తొక్కి ప్రజలకు అండగా ఉండేందుకు ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడు, కె.రాధాకృష్ణ,ఎం.రమేష్ బాబు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, జిల్లా నాయకులు కోయిలకొండ నాగరాజు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రనథ్ యాదవ్, సీపీఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత మృతి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండలంలోని తుడుమల దీన్నే గ్రామంలో శనివారం ఉదయం ఉరి వేసుకుని వివాహిత మృతి చెందింది. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన సురేంద్ర. భార్య మహేశ్వరి 29 సంవత్సరాలు అనే మహిళా ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మరణించినట్లు ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి తెలిపారు. ఆమెకు చాలారోజులుగా కడుపు నొప్పితో బాధ పడుతుండేది అని ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు ఉన్నట్లు తెలిపారు. మగ పిల్లవానికి ఎనిమిది నెలలు పిల్లవాడు తల్లి ఉరి వేసుకున్న సమయంలో కాళ్ల వద్దనే ఏడుస్తూ ఉండడంతో ఇరుగుపొరుగువారు. గమనించి చూసేసరికి ఆమె మృతి చెందినట్లు వారు తెలిపారు ఆమె తల్లి అంకాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు.. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపు తున్నట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

అన్నదాతకు అండగా కూటమి పాలన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో శనివారం మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో స్థానిక టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి 200 ట్రాక్టర్లతో శ్రీనివాస్ సెంటర్ మీదుగా సంజీవనగర్ గేట్, మున్సిపల్ ఆఫీస్ నుంచి పద్మావతి నగర్ రోడ్డు వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు జమ చేసిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పాలనలో రైతులుఅడుగడుగునా దగాపడ్డారని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని, వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల, గోస్పాడు మండల కన్వీనర్లు మునగాల విశ్వనాథరెడ్డి, తులసీశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కేసీ కెనాల్ నీటిసంఘం చైర్మన్ చాబోలు ఇలియాస్‌లతో పాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల పాలిట కల్పతరువు సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర - బనగానపల్లె : ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు రూ.31.5 లక్షలు అత్యవసర వైద్య సేవలకు నిమిత్తం లబ్ధిదారులకు రూ.13 లక్షలు విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని శివరామానంద ఆశ్రమంలోని శ్రీ కృష్ణుడి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతి విద్యామందిరం విద్యార్థుల శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణతో కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఎస్ఐ సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. సల్లా నాగరాజు యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, గుత్తి నర్సింహులు, రామతీర్థం, శివశంకర్, శేషాద్రి, దస్తగిరి, మురళి, బద్రి వెంకటేశ్వర్లు, టిఎన్ఎల్ పుల్లయ్య, కసినేని ఓబులేసు, వెంకటరమణ, సురేషప్ప, శ్రీనివాసులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను గర్భవతిని చేసి వ్యక్తి పరార్

విశాలాంధ్ర - బనగానపల్లె: మైనర్ బాలిక డెలివరీ అయి మగ బిడ్డకు జన్మ ఇవ్వడంతో మైనర్ బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్స్ ఆక్ట్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక రూరర్ కార్యాలయంలో సీఐ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ కైప గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన వ్యక్తి శారీరకంగా కలిసి గర్భవతిని చేసి పరారైనట్లు తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుని పట్టుకొనేందుకు పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సకాలంలో వర్షాలు కురవాలని పూజలు

విశాలాంధ్ర -అవుకు: కొండమీది గ్రామాలలో సకాలంలో వర్షాలు కురవాలి అని తెలుగుదేశం సీనియర్ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి, గూడాల ప్రతాపరెడ్డిల ఆధ్వర్యంలో రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవకపోతే గ్రామ సమీపాన గల తిరువెంగళయ్య స్వామికి పూజలు నిర్వహిస్తే వర్షాలు కురుస్తాయి అని ఇక్కడ ప్రజల యొక్క నమ్మకం. అర్చకులు ప్రత్యేకంగా తయారు చేసిన పాయసంను కొండపై నుంచి కిందకు పోయడం వలన ఆ పాయసం చెరువులోకి చేరితే వర్షాలు కురుస్తాయని ఇక్కడ ప్రజల విశ్వాసం. ఈ సందర్భంగా గూడాల సోదరులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడాల రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,కంబిరెడ్డి ,మోహన్ రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఎద్దులు, రైతు మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో ఉన్న శీల బోయిన చెరువులో ప్రమాదవశాత్తు పడి రెండు ఎద్దులు ,రైతు హుస్సేన్ భాష (42) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు హుస్సేన్ భాష గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాలలో వ్యవసాయ పనులు చేసి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి పక్కలో ఉన్న శీల బోయిన చెరువులో ఎద్దులను శుభ్రం చేసేందుకు బండితో సహా చెరువులోకి వెళ్లి ఎద్దులను శుభ్రం చేస్తుండగా నీటిలో శబ్దం కావడంతో ఎద్దులు ఒక్కసారిగా బెదిరి చెరువు లోపల ఉన్న పెద్ద గుంతలోకి బండితో సహా వెళ్లాయి అన్నారు. దీంతో రైతు హుస్సేన్ భాషతో సహా ఎద్దులకు ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాయి అన్నారు. ఇది గమనించిన పంట పొలాలలో ఉన్న రైతులు అక్కడికి చేరుకొని చెరువులో ఉన్న పెద్ద గుంతలో చిక్కుకొని మృతి చెందిన ఎద్దులను రైతును బయటకు తీశారన్నారు. మృతునికి భార్య పర్వీన్, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారన్నారు. శిల బోయిన చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఎద్దులు రైతు హుస్సేన్ భాషను ఎస్సై మహమ్మద్ రఫీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఒంగోలులో ఈనెల 20 నుండి 25 వరకు జరిగే 28వ సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గోస్పాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సహాయ కార్యదర్శి జిలాన్ బాష, గోస్పాడు గ్రామ కార్యదర్శి మౌలా, గిరిజన సమైక్య నాయకుడు నరసింహతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటేశ్వర్లు, గౌతమ్, ఆశిన్ బాషా, చిన్న కమ్మగిరి, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు ప్రజలు తరలిరండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: ఈనెల 20 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐపట్టణ సమితి ఆధ్వర్యంలో గోడ పత్రికలను సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్సేనా, సుబ్బరాయుడు, రమేష్, నాగార్జున, సుభాష్, జాన్, పద్మావతి, సరస్వతి, రమీజాబీ, బి సరస్వతి, ఉమాదేవి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దురుగడ్డ బాలవీరాచారి జయంతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో శిల్ప కలలకు ప్రాణం పోసిన ఆద్యుడు కీ.శే దురుగడ్డ బాల వీరాచారి అని ఆయన కుమారుడు దురుగడ్డ హరిప్రసాద్ ఆచారి కొనియాడారు. ఆళ్లగడ్డ పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న శ్రీ శారదా శిల్పకళా మందిరం ఆవరణలో శనివారం శిల్పి దురుగడ్డ బాల వీరాచారి 99వ జయంతి వేడుకలను ఆయన కుమారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వీరాచారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఫోటో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. అనంతరం హరిప్రసాద్ ఆచారి మాట్లాడుతూ గుంప్రమానుదీన్నే గ్రామానికి చెందిన తమ తండ్రి బాల వీరాచారి 1950వ సంవత్సరంలో ఆళ్లగడ్డలో శిల్పకళాలకు ప్రాణం పోసి, శిల్పకళల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. శ్రీ శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్ర చారి మాట్లాడుతూ తమ తండ్రి బాల వీరాచారి అభినవ జక్కానాచార్యులనీ కొనియాడారు.ప్రొఫెసర్ ఆదినారాయణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న, రామాచారి, లలిత కళా సమితి నిర్వాహకులు వెంకటేశ్వర రెడ్డి, శిల్పులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి పుష్కరించుకొని గోపూజ

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైలం మహా క్షేత్రంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని శ్రీ గోకులంలో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య నిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు పాల్గొన్నారు. ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు వేద పండితులు సంకల్పం పట్టించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అతివృష్టి అనావృష్టి నివారించబడి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని అర్చక స్వాములు సంకల్పం పట్టించారు. కార్యనిర్వహణ అధికారి ఆలయార్చిక వేద పండితులు అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం, అభివృద్దే ధ్యేయం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ మేరకు మహిళలకు ఆర్టిసి బస్సు ప్రయాణం అమలు చేసిన సిఎం చంద్రబాబు నాయుడుకు మహిళల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఆమె నంద్యాల జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిందనీ, మహిళా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం తదితర పథకాలను మహిళలకు అందించామన్నారు. ప్రభుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.

అభయ ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలం మిట్టపల్లె గ్రామంలో గల అభయ ఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రావణ మాసం సందర్భంగా శనివారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. రాత్రి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర- రుద్రవరం : భగవద్గీతను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేస్తున్న ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం అహోబిలం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్టు ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో శనివారం హరినగరం సమీపంలోని ఇస్కాన్ టెంపుల్‌ను రంగురంగుల విద్యుత్ దీపాలతో, అందమైన పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఇన్చార్జి చంద్రకేశవ దాస్ మాట్లాడుతూ ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, అతిథుల సమక్షంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, శ్రీకృష్ణ జన్మాష్టమి సందేశం భక్తులకు వినిపించారు. ఈ సందర్భంగా నేడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10:00 గంటలకు వైష్ణవ భజన కీర్తనలు, ఉదయం 11:00 గంటలకు శ్రీ ప్రభుపాద అభిషేకం,ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు మధ్యహ్న మహా హారతి, 56రకాల భోజన నివేదనలు ఉంటాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ ప్రభుపాద పుష్పాంజలి,మధ్యాహ్నం1:00గంటలకు సంతోషంగా భోజనాలు ఉంటాయి. ఆగస్టు 16న సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 12గంటల వరకు, ఆగస్టు 17న ఉదయం 6గంటల నుంచి 12 గంటల వరకు భోజన ప్రసాదాలు అందజేయబడతాయి. సకల భక్తులను విజయవంతం చేయాలని కోరారు.

స్టేట్ లెవెల్ అకాడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 2025 అవార్డు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు చీరాల నందు అకడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎస్ఎస్సి 2025 అవార్డును గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డికి ప్రధానం చేశారు. ఎస్ఎస్సి 2025లో స్టేట్ లెవెల్‌లో గురురాజా స్కూల్ విద్యార్థులు నర్సిరెడ్డి 597, తిరుమలేష్ రెడ్డి 595మార్కులు సాధించి స్టేట్ టాపర్స్‌గా నిలిచిన సందర్భంగా ఏపీ స్టేట్ అపుస్మా ప్రెసిడెంట్ తులసి విష్ణుప్రసాద్, చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య యాదవ్,రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సి రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ ఫలితాలే మా పాఠశాల సాధిస్తున్న విజయాలకు నిదర్శనమని స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కళలందు ఆల్ రౌండర్స్‌గా తీర్చిదిద్దుతున్న సందర్భంగా స్టేట్ అపుస్మా వారు అకడమిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేసి, స్కూల్ సాధిస్తున్న విజయాలను ప్రశంసించారని ఆయన తెలిపారు. ఈఅవార్డు సాధించిన సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి, గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డిలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

అవార్డు గ్రహీతలు సన్మానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో టైపిస్టుగా పనిచేస్తున్న యస్.షబ్బీర్ అహమ్మద్‌కు బెస్ట్ కమాండేషన్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా రాష్ట్ర మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. షబ్బీర్ యొక్క వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో పనిచేసి నందుకు జిల్లా కలెక్టర్ సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారనీ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసులు తెలిపారు. కళాశాల టైపిస్టు అవార్డును పొంది నందుకు కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసులు, లెక్చరర్స్ బాలచంద్రుడు, బాలరాజు, బాలచింతలయ్య, నాగ కుమారి తదితరులు పట్టు శాలువ కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానం చేశారు. నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా అంబటి రవికుమార్ రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలదండతో సత్కరించిన అంబటి రవికుమార్ రెడ్డి, కాటసాని జయమ్మకి పూల బొకే అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద నమ్మకంతో ఈ పదవి రావడానికి సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, తనకు పదవి అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని ప్రబోధా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రబోధా సేవా సమితి అధ్యక్షులు జనార్ధన, ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, సభ్యులు మధుసూదన్ రెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బారావు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఒంగోలులో జరిగే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో 28వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర మహాసభలలో వివిధ సాంస్కృతిక కళా రంగాలలో నిష్ణాతులైన వారిచేత భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ప్రజా ప్రదర్శనలో పార్టీ కార్యకర్తలు ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి అధిక సంఖ్యలో మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే అంశాలపై రాష్ట్ర మహా సభల్లో చర్చించి, భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల కార్యదర్శులు యు.కారుమంచి, సుల్తాన్, నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, నెట్టికంటయ్య, మండల సహాయ కార్యదర్శి జొహరాపురం కాశీ, ప్రజా సంఘాల నాయకులు నాగిరెడ్డి, సిద్ధ లింగప్ప, హనుమంతు, కోదండ తదితరులు పాల్గొన్నారు.

మోదీ నియంత వైఖరి నశించాలి : కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: దేశంలో మోదీ ప్రభుత్వం నియంత వైఖరి పాలన నశించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ 28వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ బీజేపీ సొంత పార్టీతో కేంద్రంలో అధికారంలోకి రాలేదని చంద్ర బాబు, నితీష్ కుమార్ అండదండలతో అధికారంలోకి వచ్చారన్నారు. దేశంలో ఉన్న అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్‌తో పాటు స్వతంత్రంగా పాలన చేసే వ్యవస్థలన్నిటిని మోదీ గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలను భయపెట్టి నియంత వైఖరి పాలనా సాగిస్తున్నారన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందడానికి 65 లక్షల ఓటర్లు జాబితాను తొలగించడం జరిగిందని, బెంగళూరు నగరంలో లక్ష ఓటర్లు దొంగ ఓట్లను చేర్పించి పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలిచినట్లు సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో బయటపెట్టిన మోడీ ఇప్పటిదాకా నోరు విప్పడం లేదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 30 నియోజకవర్గాల్లో ఓట్లను రిగ్గింగ్ చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇదే వైఖరితో అధికారంలోకి రావడానికి సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కి స్పష్టమైన ఆధారాలు ఇవ్వడం జరిగిందన్నారు. విదేశాల బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి,ప్రజలకు రూ.15 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని తీశారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికిన విషయం ఏమైందని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి రూ.6 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు ఆదోని నియోజకవర్గం నుంచి కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే ప్రతి ఒక్క శ్రామికుడు పాలుపంచుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు అజయ్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, సిపిఐ యువజన సంఘం సీనియర్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

18న ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కేంద్రప్రభుత్వం అమెరికా అధ్యక్షులు ట్రంప్‌తో చేసుకున్న ఒప్పందంకు నిరసనగా ఆగస్టు 18న నియోజకవర్గ కేంద్రాలు, మండలాల్లో చేపట్టే నిరసన నిరసన, ధర్నా జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకొన్న ఒప్పందం విదేశీ విధానాల వల్ల భారతదేశం ఆర్థిక వ్యవస్థ పతనము అవుతుందని 70శాతం వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతులు వ్యవసాయ కూలీలు వారు పండించుకున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని వారు విమర్శించారు. ట్రంప్ విధానాలు మాకు వద్దు మోడీ విధానాలు మాకు వద్దు అని, ఈ విధానాల వల్ల కార్పొరేట్ కంపెనీలు స్వదేశీ విదేశీ కంపెనీలకు ఊడిగం చేయడమే తప్ప రైతులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడీ విధానాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమించాలి, పండించిన పంటల మద్దతు ధరల చట్టం చేయాలి, రైతుల, కౌలు రైతుల వ్యవసాయ కార్మికుల రుణాల రద్దు చేయాలి, పదేళ్లు దాటిన ట్రాక్టర్లపై నిషేధం తొలగించాలి, అటవీ జంతువుల నుండి రక్షణ కల్పించాలి, కార్పొరేట్ కంపెనీలకు పంటలు పండే రైతుల భూములు ఇవ్వరాదు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలి అనే డిమాండ్ల అమలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో నిరసన, ధర్నాలు, ర్యాలీలు జయప్రదం చేయాలన్నారు.

ఘనంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి జయంతి

విశాలాంధ్ర - గూడూరు: దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి 105వ జయంతి వేడుకలను టీడీపీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. శని వారం గూడూరు పట్టణంలో కర్నూలు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మచ్చలేని మనిషిగా దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పలువురు నేతలు సూచిం చారు. టీడీపీ నేతలు సాగునీటి సంఘం టీసీ మెంబర్ సురేష్, అయ్యవారి నాయుడు, నారాయణ, మధు, నాగరాజు, లక్ష్మన్న, కిషోర్ వర్మ, వసంత, గుంటి రంగడు, సుంకన్న, మధు పాల్గొన్నారు.

18న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 18న, సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి, తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

రైతు సంక్షేమమే బాబు ఆశయం

విశాలాంధ్ర - హొళగుంద: రాష్ట్ర రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని తుంగభద్ర ఎల్లెల్సీ డీసీ-1 కమిటీ చైర్మన్ వెంకట శివప్రసాద్ అన్నారు. ఆలూరులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పథకం మద్దతుగా నిర్వహించే ర్యాలీకి శనివారం బయలు దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని, సబ్సిడీ యంత్రం ఉపకరణాలు, సబ్సిడీ డ్రోన్లను అందించి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని స్పష్టం చేశారు. తుంగభద్ర దిగువ కాలువ ద్వారా ఆయకట్టు రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. వీరి వెంట టీడీపీ యువ నాయకుడు బి.గిరి మల్లేష గౌడ, టీడీపీ నాయకులు రాజా పంపన గౌడ, కొడాలి వేణు గోపాలరావు, ఎం.శ్రీనివాసరావు, విజయ్ కుమార్, శాలి, మహబూబ్ బాష, నూర్ తదితరులున్నారు.

నేడు ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: నేడు ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న కీర్తనా అనాశణాలయంలో అన్నసంతర్పణ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరంట్ల కొండప్ప, ఐజేయూ సభ్యులు కె.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, పార్లమెంట్‌సభ్యులు బస్తిపాడు నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరుచరితా రెడ్డి, దస్తగిరి, నగర కమిషనర్ విశ్వనాథ్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ఏపీయూడబ్ల్యూజే సభ్యులు, జర్నలిస్టులు పాల్గొనాలని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మాణం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఖరీఫ్ సాగునీటికి ఎలాంటి డోకా లేదు

విశాలాంధ్ర - హొళగుంద: తుంగభద్ర జలాశయం నుండి ఎల్లెల్సీ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే విషయంలో ఖరీఫ్ సీజన్ పంటకు ఎలాంటి డోకా లేదని తుంగభద్ర బోర్డు ఈఈ నారాయణ నాయక్ తెలిపారు. శనివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ జలాశయంలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయని 14 గేట్లను ఎత్తి తుంగభద్ర నదికి 46వేల క్యూసెక్కు నీటిని విడుదల చేశామన్నారు. జలాశయం గేట్లు భద్రంగా ఉన్నాయని, సాగునీటిని పూర్తిస్థాయిలో అందించడానికి సిద్ధంగా ఉన్నామని, ఆయకట్టు రైతులు తుంగభద్ర జలాశయం నీరు వస్తాయో లేదో అనే ప్రశ్నకు స్వస్తి పలకాలని కోరారు. నీరు ఉన్నంతవరకు కర్రీ సీజన్ ముగిసే వరకు ఆయకట్టు పొలాలకు నీరు ఇస్తామని రైతులు ఆయకట్టుకులాలకు నీటిని మళ్లించుకుని అధిక దిగుబడి సాధించాలని విజ్ఞప్తి చేశారు. రబి సీజన్ పంటలపై రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయని, తన ప్రమేయం ఏమీ లేదన్నారు. రైతులు తుంగభద్ర నీటి విషయంలో ఆందోళన చెందొద్దన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలో అరికేర రోడ్డులో ప్రసిద్ధి గాంచిన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పూజారులు అభిషేకం, పుష్పార్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలో సంప్రదాయ బద్ధమైన కీర్తన, వ్యాసాల, ప్రసంగాలు కార్యక్రమాలను కొనసాగించారు. ఘనంగా జరిగే ఈ వేడుకలకు పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. అష్టమి రోజైన శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, ఊయల కార్యక్రమంతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మన్న, సభ్యులు మహాదేవమ్మ, వీరస్వామి, నాగరాజు, కర్రి బసప్ప, బసవరాజు, భక్తులు పాల్గొన్నారు.

అబ్బో.. హొళగుంద రోడ్లు ఎంత గబ్బో..

విశాలాంధ్ర - హొళగుంద: స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్, సినిమా రోడ్డు వరకు రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు గుంతలు, గుంతలుగా ఉండడంతో వర్షం నీరుచేరి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రోడ్డు మరమ్మత్తు కోసం వేసిన జిగురు మట్టి వల్ల చిన్నపాటి వర్షానికి ప్రజలు కాలు జారి పడుతున్నారు. రోడ్డు బుడగకుంటగ, చిత్తడిగా, ఇబ్బడి ముబ్బడిగా ఉండడంతో రోడ్డుపై ఎలా నడవాలంటూ ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపించారు. రోడ్డుపై విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రోజు తిరుగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక బస్సులు అధిక సంఖ్యలో తిరుగుతున్నాయి ఎప్పుడూ రద్దీగా ఉండే రోడ్డు అద్వానంగా ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడి రోడ్డుపై తిరుగుతున్నారు. హొళగుంద వయ హే బ్బటం, దానాపురం రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారడంతో ప్రజలు రోడ్డుపై తిరగక ఎల్లార్తి, కురుకుంద, కమ్మరచేడు మీదుగా ఆదోనికి తిరుగుతున్నారు. నాగరక నవి, హెబ్బూర్, రోడ్డు, కడ్లే మాగి, తదితర గ్రామాల రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు అబ్బో హొళగుంద రోడ్లు ఎంత గబ్బు అంటూ వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని కొత్త రోడ్లు వేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

రైతులకు యురియా పంపిణి చేసిన నాయకులు

విశాలాంధ్ర - నందవరం: రైతులకు సకాలంలో యూరియాను అందించే ఏకైక ప్రభుత్వం టీడీపీ కూటమి ప్రభుత్వమేనని మండల టీడీపీ మండల అధ్యక్షులు మాచాపురం కాశీంవలి అన్నారు. శనివారం ఆయన మండలంలోని పెద్దకొత్తిలి, చిన్న కొత్తలి, గంగవరం, జోహార పురం, సజీవపురం, రాయచోటి, గురజాల, మిట్ట సోమాపురం గ్రామాల్లో రైతులు యూరియాను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా సమస్య రాకుండా ఎప్పటికప్పుడు యూరియాను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నందవరం మండలం వివిధ గ్రామాల్లో 400 డీఏపీ, 566 యురియా బస్తాలను రైతులు అందించడం జరిగిందన్నారు. రైతుల పక్షపాతి అయినందుకే సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకుమొదటి విడతగా రూ.7వేలు అందించడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకునే వ్యక్తి సీఎం చంద్రబాబు అని, అందుకోసమే మహిళలకు ఉచిత ఫ్రీ బస్సును అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదిశేషు, మిట్ట సోమాపురం వీరేష్, డబ్బా ఈరన్న, సోమన్న పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : గోకులాష్టమిని పురస్కరించుకొని ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని గొళ్లలదొడ్డి గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొనిముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా గ్రామ పురవీధుకుండా మేళతాళాలతో ఆలయం దగ్గరకు తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీకృష్ణుని విగ్రహానికి అలంకరణ చేపట్టారు. కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడి వేశాధారణలో బాలలను కృష్ణుని వేషధారణలతో సుందరంగా అలంకరించారు. ఈ కృష్ణాష్టమి వేడుకలలో గ్రామంలో ప్రజలందరూ కింది వంటలు చేసుకుని వచ్చిన బంధువులతో కలిసి ఆనందంగా గడుపుకున్నారు.

అన్నదాతకు అండగా కూటమి పాలన

విశాలాంధ్ర -ఆలూరు : అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని రాయలసీమ ఆర్టిసి రీజినల్ చైర్మన్ పూలు నాగరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో శనివారం మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నుంచి 200 ట్రాక్టర్లతో అంబేద్కర్ సర్కిల్ మీదుగా బెల్లగుండ ఆంజనేయస్వామి విగ్రహం వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతులు అడుగడుగునా దగాపడ్డారని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని, వరి, మొక్కజొన్న, సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వీరభద్ర గౌడ్, మండల కన్వీనర్ అశోకు, కామినే హల్ రమేష్, ఏరురు మీనాక్షి నాయుడు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 18న క్విట్ కార్పొరేట్ నినాదంతో ధర్నా

విశాలాంధ్ర - కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న సోమవారం నిర్వహించే రైతలతో ధర్నా, ట్రంప్ మోడీల దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కోడుమూరులోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమించుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలలో క్విట్ కార్పోరేట్ నినాదంతో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు మద్దూరు చిన్న రాముడు, హమాలి సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు మరువలేనివి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రద్యద్యమంలో కీలకంగా వ్యవహరించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. 1909 ఆగస్టు 16న శ్రీకాకుళంలోని బారువలో ఓ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో ఆయన జన్మించారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. పలు ఉద్యమాలలో పాల్గొన్న గౌతు లచ్చన్న అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా ప్రజలకు సేవలందించారన్నారు. స్వాతంత్రోద్యమంలో వారు చూపిన పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, గౌడ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్, రవి శంకర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, శేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, గౌడ్ సేనసంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, రాంబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన విద్యార్థిని

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుందలో కూలీ కార్మికుని కూతురు జిల్లాకే ప్రథమ స్థానం పొందడం పట్ల ప్రజలు శనివారం హర్షం వ్యక్తం చేశా రు. హొలగుంద జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిని ఎం.కొబ్రా చదువుతుంది. కూలీ కార్మికుని ఎం.ఫయాజ్ విద్యార్థి చదువుకు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. కూతురు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాషా పాత్ర గురించి జిల్లాల్లో 13 స్కూల్లలో ఈ వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ వ్యాసరచన పోటీల్లో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చదివే హొళ గుంద విద్యార్థినిఎం కోబ్రా జిల్లాకే ఫస్ట్ రావడం సంతోషించకు తగ్గ విషయమని టీచర్లు, కుటుంబ సభ్యులు అభినందించారు. కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, హజ్ కమిటీ డైరెక్టర్, డీఎండబ్ల్యూ ఆఫీసర్ సబియా పర్వీన్ సాహెబాలు మెమోరండం, ప్రశంసా పత్రం ఇచ్చారు. అవార్డు రావడం సంతోషించదగ్గ విషయమని, పిల్లలు కష్టపడి చదివి ఉన్నత పదవులు పొందేలా కష్టపడాలని టీచర్లు, ఎంఈఓలు కోరారు.

రోడ్డుకు అడ్డంగా పశువులు.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద వాల్మీకి సర్కిల్ వద్ద శనివారం పశువుల గుంపు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. హొలగుంద నుండి బళ్ళారికి వెళ్లే రస్తాలు పశువులు అడ్డదిడ్డంగా ఉండడంతో వాహనాలు, ప్రజలు నానా అవస్థలు పడి తిరిగారు. పశువులు అధిక సంఖ్యలో రోడ్డుకు అడ్డంగా ఉండడం వల్ల ప్రజలు రోడ్డుపై తిరగడానికి భయపడ్డారు. గ్రామంలో ఆవార పశువులు ఎక్కువయ్యాయని వీటిని తొలగించే అధికారులు పత్తా లేకుండా పోయారని, పశువులను దూరంగా అధికారులు తరలించకుండా పట్టించుకోక పోయారని ప్రజలు ఆరోపించారు. గతవారం ఆవారా పశువుల దాడికి ఆలూరులో ఒకరు మృతి చెందారు. ఆవారా పశువులు రాత్రివేళలో వీధుల్లో తిరిగి ఇళ్లలో దూరుతున్నాయని ప్రజలు వాపోయారు. ఆవారా పశువుల యజమానులకు నోటీసులు జారీ చేయాలని లేకపోతే ఆవారా పశువులను బందెల దొడ్డిలో బంధించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. పశువుల బెడద నుండి కాపాడాలని ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆలూరు : ఆలూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నంత పాఠశాల-1, 1990-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపిక లను అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, రుక్మిణి భాయి, రమణయ్య, పవన్ కుమార్, జయరాజు, గోపాల్, రాజశేఖర్ గౌడ్, చిన్నబాబు, మాధవ స్వామి, పూర్వ విద్యార్థులు వన్నప్ప, రామాంజనేయులు, నాగరాజు, విశ్వేశ్వర స్వామి, రాజశేఖర్, శంకర్, బాష, శంకర్ రెడ్డి, ఈరన్న, మధురెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని, కర్నూలు వ్యవసాయ మార్కెట్ ను పాలకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి, చైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. తనను నమ్ముకున్న క్యాడర్‌కు తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. టీడీపీ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్‌బీకి చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో, ఈ చైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందన్నారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపి మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి చైర్మన్ పదవి రావడం అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టీడీపీ మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

మార్ల మడికి రోడ్డును కాపాడేదెవరు..

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద నుండి మార్ల మడకి వరకు రూ.5 కోట్లతో అధికారులు కొత్త రోడ్డు నిర్మించారు. రోడ్డు కొత్తగా ఉంచడం పట్ల ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక ప్రజలకు, వాహనాల రాపోకలకు ఎంతో సులభం అయింది. రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉన్నప్పుడు ప్రజలు పడరాని పాట్లు పడి గ్రామాలకు చేరుకునే వారు. కొత్త రోడ్డు అధికారులను నిర్మించడం వల్ల మార్ల మడకి, నాగర కన్వి, పొన్నూరు గ్రామాల ప్రజలు వ్యక్తిగత, ప్రభుత్వ పనుల కోసం తిరుగుతున్నారు. అయితే కొందరు విద్యుత్ స్తంభాలు, చెట్ల కొయ్యలను ట్రాక్టర్ ద్వారా రోడ్డుపై ఈడ్చుకుంటూ ప్రజలు అడ్డుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కొందరు ట్రాక్టర్ గజ్ వీల్ తిప్పడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతుందని, దీనివల్ల రాకపోకలకు కష్టంగా మారుతుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు శనివారం విలేకరులకు తెలిపారు. ఎంతో కష్టపడి సాధించి వేసుకున్న రోడ్డు మీద గేజ్ వీల్ తిరిగితే రోడ్డు ధ్వంసం ధ్వంసం అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

విశాలాంధ్ర - కర్నూలు: అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని జిల్లా గౌడ ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు కేఈ కుమార్ కొనియాడారు. శనివారం కేఈ ప్లాజాలోని కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాలకోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. స్వాతంత్రద్యమంలో కీలకంగా వ్యవహరించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. 1909 ఆగస్టు 16న శ్రీకాకుళంలోని బారువలో ఓ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో ఆయన జన్మించారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. పలు ఉద్యమాలలో పాల్గొన్న గౌతు లచ్చన్న అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా ప్రజలకు సేవలందించారన్నారు. స్వాతంత్రోద్యమంలో వారు చూపిన పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురేష్ గౌడ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీరాములు, గౌడ సంఘం నాయకులు నాగసేషన్న, సాయికుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌడ్ సేన సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

మోదీ నియంత వైఖరి నశించాలి : కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: దేశంలో మోదీ ప్రభుత్వం నియంత వైఖరి పాలన నశించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ 28వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ బీజేపీ సొంత పార్టీతో కేంద్రంలో అధికారంలోకి రాలేదని చంద్ర బాబు, నితీష్ కుమార్ అండదండలతో అధికారంలోకి వచ్చారన్నారు. దేశంలో ఉన్న అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్‌తో పాటు స్వతంత్రంగా పాలన చేసే వ్యవస్థలన్నిటిని మోదీ గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలను భయపెట్టి నియంత వైఖరి పాలనా సాగిస్తున్నారన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందడానికి 65 లక్షల ఓటర్లు జాబితాను తొలగించడం జరిగిందని, బెంగళూరు నగరంలో లక్ష ఓటర్లు దొంగ ఓట్లను చేర్పించి పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలిచినట్లు సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో బయట పెట్టిన మోదీ ఇప్పటిదాకా నోరు విప్పడం లేద న్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 30 నియోజక వర్గాల్లో ఓట్లను రిగ్గింగ్ చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇదే వైఖరితో అధికారంలోకి రావడానికి సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కి స్పష్టమైన ఆధారాలు ఇవ్వడం జరిగిందన్నారు. విదేశాల బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి, ప్రజలకు రూ. 15 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని తీశారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలకిన విషయం ఏమైందని విమర్శించారు. రాష్ట్రం లో డబుల్ ఇంజన్ సర్కార్‌తో పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి రూ.6 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్న హామీ ఏమైంద న్నారు. ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలు నగరం లో జరుగు సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు ఆదోని నియోజకవర్గం నుంచి కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే ప్రతి ఒక్క శ్రామి కుడు పాలుపంచుకుని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు అజయ్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, సిపిఐ యువజన సంఘం సీనియర్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు పోటీపడ్డారు. వరుస సెలవు రోజులు కావడంతో భక్తులతో శ్రీశైలం కిటకిట లాడుతుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఆలయ వేళల్లో మార్పులు చేసి శ్రీశైలంవచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా స్వామి అమ్మ వాళ్ల దర్శనాన్ని కల్పిస్తున్నారు 70వేల మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా..

ఎస్సైకి ఉత్తమ అవార్డు రావడం పట్ల హర్షం

విశాలాంధ్ర - హొళగుంద: 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రమ్ పాటిల్‌లచే ఉత్తమ అవార్డు పొందిన ఎస్సై దిలీప్ కుమార్‌కు టీడీపీ నాయకులు కురువ సర్దార్ శనివారం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఉత్తమ అవార్డు రావడం పట్ల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సై దిలీప్ కుమార్ నేరాలు కట్టడి చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ అవార్డు పొందడం పట్ల రెట్టింపు పని చేయడానికి ఎంతో అనుకూలమైందని అన్నారు. కార్యక్రమంలో ఎల్లార్తి టీడీపీ నాయకులు బసప్ప, సర్దార్, చిన్న రంగస్వామి, పెద్ద రంగస్వామి, లక్ష్మీకాంత్, డీకే శేఖర్, చిన్న రాజా, హరిజన నాగరాజ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతదేశ మాజీ ప్రధాన మంత్రిగా, రాజకీయ నాయకుడిగా, కవిగా, రచయితగా, వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయ్ అని బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కొనియాడారు. బిజెపి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని, రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువనే గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయనొకరని, ఆరేళ్లపాటు ప్రధానిగా దేశాన్ని పరిపాలించారన్నారు. ఆగస్టు 16న వాజ్‌పేయ్ వర్ధంతి సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మేడ మురళీధర్, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్. నిమ్మకాయల సుధాకర్, చాందిని, సెక్రెటరీ కూరాకుల భరత్, వసుపుల రవికుమార్, బెక్కం నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముక్తార్ భాష, సీనియర్ నాయకులు చల్ల మధులు నివాళులర్పించారు.

వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జిల్లా పరిధిలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీపీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈపనగండ్ల శ్రీనివాస యాదవ్ జిల్లా కలెక్టర్ గనియా రాజకుమారి, పశుసంవర్ధక శాఖ అధికారులను కోరారు.. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ అధికారులు, మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కోరారు. అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు కొనసాగించాలని ప్రతి తాలూకా కేంద్రంలోనూ, మండల కేంద్రంలో అనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సమాజం నుంచి వీధి కుక్కలకు హాని కలగకుండా చూడాలని ఆయన జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమానికి జంతు ప్రేమికులు, తాము పూర్తిగా సహకరిస్తామన్నారు.

బీసీజేఆర్ సంక్షేమ ట్రస్ట్ తరపున రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కార్మిక బీమా పథకం క్రింద బనగాన పల్లె మంత్రి క్యాంపు కార్యాల యంలో శనివారం సయ్యద్ హఫీజ్ బాషకు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అందజేశారు. నియోజకవర్గానికి చెందిన సయ్యద్ హఫీజ్ భాషా వృత్తి రీత్యా ట్రైలర్ పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. వ్యక్తిగత ఆరోగ్య సమస్యల కారణంగా, కిడ్నీ ఇన్ఫెక్షన్ కావడంతో అత్యవసరంగా ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడం జరిగింది. దీంతో ఆ కుటుంబానికి వైద్యసాయం నిమిత్తం మంత్రి ఆధ ర్యంలోని బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ రూ.10 వేలు సాయం అందించారు. బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథకంలో నమోదు చేసుకున్న వారు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సాయం, ఏదైనా యాక్సిడెంట్ జరిగితే తక్షణ వైద్య సాయం కోసం దాదాపు రూ.20 వేలు వరకు సాయం అందించడం ద్వారా బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని కార్మిక బీమాతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజల జీవితాల్లో ధీమా కల్పించడం జరుగుతోంది.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు : మండలంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. యాదవ వీధిలో వెలసిన శ్రీకృష్ణుని ఆలయంలో అర్చకులు అంబరీష్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కొలువుదీరిన కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయము ఆలయం వద్దకు చేరుకున్న యాదవులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం వద్ద ఉట్టికొట్టుట, స్తంభంపాకుట కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, మద్దయ్య, ప్రసాద్, ప్రతాప్, అంజి, మద్దిలేటి, రాజశేఖర్, శ్రీనివాసులు, నాగరాజు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న అపుస్మ నియోజకవర్గ అధ్యక్షులు అమీర్ బాష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రకాశం జిల్లా చీరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు అమీర్ బాషా సేవలను, దేశభక్తిని కొనియాడుతూ అపుస్మ రాష్ట్ర చీఫ్ మెంటర్ కృష్ణారెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ, అపుస్మ స్టేట్ చైర్మన్ ఎంవి రామచంద్రారెడ్డి, అపుస్మ రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, అడిషనల్ జనరల్ కార్యదర్శి ఎంబిఎస్ శర్మ తదితరులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అమీర్ భాషను అభినందిస్తూ మరిన్ని కార్యక్రమాలు గుణాత్మకంగా సాగించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అమీర్ భాష అవార్డు అందుకోవడం పట్ల నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, ప్రముఖులు, విద్యావేత్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాథమిక సభ్యత్వ కుటుంబాలకు భరోసా

విశాలాంధ్ర - బనగానపల్లె: టీడీపీ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు కష్ట కాలంలో పార్టీ అందిస్తున్న ప్రమాద బీమా చనిపోయిన వారి కుటుంబ సభ్యులను తీసుకురాలేక పోయినప్పటికీ ఆర్థికంగా అండగా నిలుస్తుందన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. నలుగురు కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు చొప్పున బీమా సొమ్ము మొత్తంగా రూ.20 లక్షలు టీడీపీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మృతిని కుటుంబ సభ్యులు కలిసి ధన్యవాదాలు తెలిపారు.

యాగంటి ఉమా మహేశ్వర స్వామి సన్నిధిలో బీసీ ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలంలోని ప్రముఖ శైవక్షత్రమైన యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి ని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి శనివారం నాడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీసీ ఇందిరారెడ్డి ఆలయం చేరుకోగానే ఆలయ పండితులు, ఆలియా ఈవో పాండురంగారెడ్డి, ఉప సర్పంచ్ బండి మౌలీశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు బిసి ఇందిరా రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సంగు శంకేశ్వర రెడ్డి, బత్తుల నారాయణరెడ్డి,మల్లేష్ రెడ్డి, రామశేఖర్, మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది రమేష్ బాబు పాల్గొన్నారు.

వినాయకుని ఘాటును పరిశీలన



విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని కైప గ్రామంలో గల కైప చెరువు వినాయకుని ఘాటును గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు టంగుటూరి సీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, నిమజ్జన ఘాట్ ఇంచార్జ్ నాగేష్ బాబు, బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి సీనయ్య మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన కైప చెరువు నందు గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు హిందూ సోదరులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగరాజు, బండి వెంకటేష్, ఖాదర్, హిందూ సోదరులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: నేడు ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న కీర్తనా అనాశనాలయంలో అన్నసంతర్పణ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు గౌడ్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు గోరంట్ల కొండప్ప, ఐజేయూ సభ్యులు కె.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, పార్లమెంట్‌సభ్యులు బస్తిపాడు నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరుచరితా రెడ్డి, దస్తగిరి, నగర కమి షనర్ విశ్వనాథ్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో నగరంలోని ఏపీయూడబ్ల్యూజే సభ్యులు, జర్నలిస్టులు పాల్గొ నాలని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలి స్టులకు సన్మానం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

శ్రీకృష్ణుని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పద్మావతినగర్ లోని శ్రీకృష్ణ దేవాలయం నందు శ్రీ కృష్ణ భగవాన్ సేవాసమితి వారు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు, నాయకులు శ్రీకృష్ణ దేవాలయం నుంచి ఉట్టి ఊరేగింపు నిర్వహించారు. అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమను ఉంచి పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువత, పిల్లలు, భజనలు,కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జ్ఞానం, మోక్షం, బ్రహ్మం, ఆధ్యాత్మికం గురించి అద్భుతంగా చెప్పిన భగవాన్ శ్రీకృష్ణుని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, మానవుడు తన జీవితంలో ఎదుర్కొనే ప్రతి సంఘటనకు భగవద్గీత ద్వారా ధర్మమార్గం చూపించిన శ్రీకృష్ణుడి మార్గం సమ సమాజానికి, సర్వమానవ సంక్షేమానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. శ్రీ కృష్ణుని దివ్యమైన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, వరప్రసాద్ యాదవ్, విజయగౌరీ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, చంద్రుడు, పార్థసారథి, మెట్ల శ్రీనివాసరావు, హరి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కృష్ణ మంది రాలకు భక్తులు మహి ళలు పోటెత్తారు. శ్రీకృష్ణ మందిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని అంకిరెడ్డి పల్లి గీతా ఆశ్రమం, బెలుం గ్రామంలోని కృష్ణ మందిరం, ఇటిక్యాల గ్రామంలోని గీతా మందిరం, త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మీర్జాపురం నాయన పల్లి బంధార్లపల్లి తదితర గ్రామాలలో తాత్కాలిక మందిరాల్లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ విగ్రహాలకు పూజలు చేశారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వ ర్యంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. వెంకట శివారెడ్డి సహకారంతో బెలుం శ్రీకృష్ణ మందిరం నందు నెల్లూరు శ్రీ సిద్ధ జ్ఞానాశ్రమం పీఠాధిపతి శ్రీ శుద్ధ చైతన్యందా స్వాములు వారిచే ప్రవచనాలు, రామాపురం లోని విశ్వతేజ స్కూల్ విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల భజన సంఘాల వారిచే హరినామ సంకీర్తనలు భజనలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని కృష్ణ మందిరాల నందు విచ్చేసిన భక్తులకు అన్నదానం గావించారు.

ఆదర్శవంతంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని, కర్నూలు వ్యవసాయ మార్కెట్ ను పాలకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి, ఛైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. తనను నమ్ముకున్న క్యాడర్‌కు తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. టీడీపీ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్‌బీకి ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో, ఈ ఛైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందన్నారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపి మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి ఛైర్మన్ పదవి రావడం అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమి శెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టీడీపీ మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

మార్ల మడికి రోడ్డును కాపాడేదెవరు..

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద నుండి మార్ల మడకి వరకు రూ.5 కోట్లతో అధికారులు కొత్త రోడ్డు నిర్మించారు. రోడ్డు కొత్తగా ఉంచడం పట్ల ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక ప్రజలకు, వాహనాల రాపోకలకు ఎంతో సులభం అయింది. రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉన్నప్పుడు ప్రజలు వడరాని పాట్లు పడి గ్రామాలకు చేరుకునే వారు. కొత్త రోడ్డు అధికారులను నిర్మించడం వల్ల మార్ల మడకి, నాగర కన్వి, పొన్నూరు గ్రామాల ప్రజలు వ్యక్తిగత, ప్రభుత్వ పనుల కోసం తిరుగుతున్నారు. అయితే కొందరు విద్యుత్ స్తంభాలు, చెట్ల కొయ్యలను ట్రాక్టర్ ద్వారా రోడ్డుపై ఈడ్చుకుంటూ ప్రజలు అడ్డుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కొందరు ట్రాక్టర్ గజ్ వీల్ తిప్పడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతుందని, దీనివల్ల రాకపోకలకు కష్టంగా మారుతుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు శనివారం విలేకరులకు తెలిపారు. ఎంతో కష్టపడి సాధించి వేసుకున్న రోడ్డు మీద గేజ్ వీల్ తిరిగితే రోడ్డు ధ్వంసం ధ్వంసం అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.